బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన ఉప్పల వెంకటేశ్

మాజీ సీఎం కేసీఆర్‌తో ఉప్పల వెంకటేశ్

కల్వకుర్తి, జూన్ 8 : తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను శనివారం మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలు విషయాలను మాజీ ముఖ్యమంత్రి అడిగారని ఉప్పల వెంకటేశ్ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అధికార పక్షం తప్పు ఒప్పులను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ, ప్రజల మధ్యలో ఉండాలని కేసీఆర్ తనకు సూచించినట్లు ఉప్పల పేర్కొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన స్వేరోస్ సభ్యులు

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో నాయకులు

వెల్దండ, జూన్ 8 : మండలంలోని కొత్ర గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు, స్వేరోస్ బూత్కురి మల్లేశ్, పలువురు నాయకులు శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన నాయకులు ఆయనతో ఎంపీ ఎన్నికల ఫలితాలు, తదితర విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో పాత్రికేయులు ఎం. శెట్టి వెంకటయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పత్రికా రంగానికి రామోజీరావు దిక్సూచి

నాగర్‌కర్నూల్‌టౌన్/తిమ్మాజిపేట, జూన్ 8 : పత్రికా రంగానికి రామోజీరావు దిక్సూచి అని సీనియర్ జర్నలిస్టు అబ్దుల్లాఖాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా నిష్ణాతులుగా తీర్చిదిద్దిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలో పలువురు జర్నలిస్టు, బీఆర్ఎస్ నాయకులు రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేశ్, రాజేశ్‌గౌడ్, చందు, ఉమాశంకర్, అహ్మద్, సత్యం, శ్రీనివాస్‌గౌడ్, షేఖ్ ఫరిద్ ఉన్నారు.

రామోజీ కృషి ఎనలేనిది..

అచ్చంపేట రూరల్, జూన్ 8 : తెలుగు భాష, జర్నలిజం అభివృద్ధికి రామోజీరావు విశేష కృషి చేశారని టీయూడబ్ల్యూజే(హెచ్-143) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎల్.చందూనాయక్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్‌తో ప్రపంచంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పారన్నారు. తెలుగు పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టించారని, ఆయన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరని పేర్కొన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అసమాన్యుడిగా దేశం గుర్తించే స్థాయికి ఎదిగి జాతికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE AT: NAGARKURNOOL
O.S.No. 68 of 2021
Between:
Chandrakala and others ...Plaintiffs
AND
A. Basamma and others ...Defendants
To,
1. Kumari D/o Late. A. Shankaraiah, age:45 yrs (D-8)
2. A.Nagaraj S/o Late. A. Shankaraiah, age:35 yrs (D-9)
3. A. Nandakishore S/o Late. A. Shankaraiah, age:30 yrs (D-10)
4. Lalitha D/o Late. A. Kondaiah, age: 40 yrs (D-11)
All R/o H.No.4-12/1, Polepally R/m. Bijinapally, Nagarkurnool District.
5. A. Pradeep S/o Late. A. Kondaiah, age: yrs, R/o. H.No.4-12/1, Polepally R/m. Bijinapally, Nagarkurnool Dist (D-13).
6. Bhagya D/o Late. A. Ramulu, age: 34 yrs, Occ: Household C/o. Umadevi R/o 4-18, Polepally Village, R/m. Bijinapally, Nagarkurnool Dist. (D-16).
7. A. Pushpamma W/o Late. A. Shivaraj, age: 52 yrs, Occ: Household, R/o. H.No.4-13, Polepally Village, R/m. Bijinapally, Nagarkurnool Dist., (D-20)
8. Rani D/o Late. A. Shivaraj, age: 32 yrs, R/o H.No.4-12, Polepally village, R/m. Bijinapally, Nagarkurnool Dist. (D-21)
Whereas the Plaintiffs has instituted as suit against you for Partition of suit lands you are hereby summoned to appear in this court in Person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall he accomplained by some person able to answer all such questions on the day 25th of June, 2024 at 10-30 O' clocks. In the forenoon to answer the claim, and further you are hereby directed to file within 30 days of Service of this Summon a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which you base your defense. In default of above the case will be decided in your absence as expartie.
// By order of the court //
K. ANAD RAO B.Com., LL.B.,
ADVOCATE, # 1-2-123/3/C, Station Road
Mahabubnagar. Cell: 9441016518

నిన్న ఇంటర్ ఫలితాలలో అక్షర ప్రభంజనం
నేడు నీట్ ఫలితాలలో అక్షర జయభేరి

• కోచింగ్ తీసుకున్న 21 మందిలో 5 గురికి MBBS సీట్లు సాధించిన సంస్థ
• మెంటర్ పద్ధతిలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
552 /720 సనాఫాతిమా
Reg.No.240410021484
IPE-2024 I Year B.PCలో
437/440 436/440 436/440 436/440
Longterm Classes Start from:10-6-2024
అక్షర జూనియర్ కళాశాల
IIT-JEE/NEET ACADEMY
రిలయన్స్ మార్ట్ పైన, న్యూటౌన్, మహబూబ్‌నగర్
9704411150, 9704611150

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC MEMO MISSING
నేను అనగా Mahamood Khan S/o Mahaboob Khan, Age: 43 Yrs. Occ: Business, Kalwakurthy Mdl., Nagarkarnool Dist., తేది:10-05-2024 రోజు మహబూబ్‌నగర్ వెళ్ళే బస్సులో నా యొక్క ఆధార్ కార్డ్, SSC Memo ఒరిజినల్ ఉన్న బ్యాగు పోయినది. ఎవరికైన దొరికినచో ఈ క్రింది సెల్ నంబర్‌కు సంప్రదించి తెలియజేయగలరు.
8328554274, 9985410413

HOUSE FOR SALE
★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.
NT-327835

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★MVR రియాలిటీ గ్రూప్ మహబూబ్‌నగర్ మరియు నాగర్‌కర్నూల్ నందు పని చేయుటకు Open Plots and Villas Sales Managers, Civil Engineers, Agriculture Diploma's and Accountants కావలెను. సంప్రదించాల్సిన Contact No: 9849000978, 9391745197
.NT-MBNR

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..

- బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి
- నోడల్ ఆఫీసర్ జీవన్‌కుమార్


అచ్చంపేట రూరల్ : విద్యార్థులకు అడ్మిషన్ ఇస్తున్న నోడల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు

అచ్చంపేట రూరల్, జూన్ 8 : విద్యతోనే విద్యార్థి భవిష్యత్తు ముడిపడి ఉంటుందని, బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని నోడల్ ఆఫీసర్ జీవన్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని టంగాపూర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులను ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమానికి జీవన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందని.. ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ బడుల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా సింగారంలో హెచ్ఎం రమణ, ఉపాధ్యాయులు గోపాల్‌నాయక్ బడిబాటలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శ్రీధర్, గణేశ్, స్ట్రాంగ్ టీచర్ రఘునాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రణయమ్మ, శ్యామల, సుష్మిత, సింధూరి, సీఆర్‌పీ స్వాతి పాల్గొన్నారు.

చంద్రకల్‌లో..

పెద్దకొత్తపల్లి, జూన్ 8 : మండలంలోని చంద్రకల్‌లో సీఆర్‌పీ రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు ఉన్నాయని.. నాణ్యమైన విద్య కూడా అందదన్నారు. మండలకేంద్రంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తలిదండ్రులు పాల్గొన్నారు.

30 మంది విద్యార్థులు చేరిక

తిమ్మాజిపేట, జూన్ 8 : మండలంలో నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 30 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరినట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించినట్లు తెలిపారు.

తిమ్మాజిపేట : బాజీపూర్ పాఠశాలలో చేరిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

లోక్ అదాలత్‌లో 15 కేసులు పరిష్కారం

లింగాల, జూన్ 8 : అచ్చంపేట కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 15 కేసులు పరిష్కారమైనట్లు ఎస్సై జగన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్యాభర్తల గొడవలు, భూ తగాదాలు వంటి పలు కేసులకు సంబంధించిన వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చి పరిష్కారం చేసినట్లు తెలిపారు. లోక్‌అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'నీట్' లీకేజీపై విచారణ జరపాలి

కొల్లాపూర్, జూన్ 8: దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. నీట్ ఫలితాల్లో 720 మార్కులకు 720 రావడంతోపాటు పరీక్ష కేంద్రం కూడా ఒక్కటే కావడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. తక్షణమే నీట్ ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలన్నారు. పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెప్పినా కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. పేపర్ లీకేజీ వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేయిస్తే అన్ని విషయాలు బయటకొస్తాయన్నారు.

హెచ్ఎంలకు యూనిఫామ్స్ అందజేత

హెచ్ఎంలకు యూనిఫామ్స్ అందజేస్తున్న అధికారులు

తిమ్మాజిపేట, జూన్ 8 : తిమ్మాజిపేట మండలంలోని మహిళా సంఘాల ద్వారా సిద్ధం చేసిన యూనిఫామ్స్‌ను హెచ్ఎంలకు అందజేశారు. శనివారం ఐకేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని 21 ప్రభుత్వ పాఠశాలకు చెందిన 870 మంది విద్యార్థులకు సంబంధించిన యూనిఫాంలను ఎంఈవో శ్రీనివాసులు, ఏపీఎం శ్రీహరి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రూప్-1 పరీక్ష

- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 8 : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆదివారం జరుగనున్న గ్రూప్-1 పరీక్ష సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న 18 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ కేంద్రంలో 14, పాలెంలో 2, తెలకపల్లిలో 2 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్స్, ఇతర షాపులను మూయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఐదుగురు పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. బయోమెట్రిక్ ఉంటుందని, కావున పరీక్ష రాసే విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యం అయినా లోనికి పంపడానికి వీలు లేదని, హాల్ టికెట్, ఐడీ కార్డు అన్ని జాగ్రత్తగా చూసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలన్నారు. మీ యొక్క పరీక్ష కేంద్రాలకు సంబంధించిన అడ్రస్ తెలియకుంటే బస్టాండ్ వద్ద యూనిఫాంలో మూడు టీంలుగా ఆరు మంది పోలీస్ సిబ్బంది ఉంటారని, వారిని పరీక్ష కేంద్రాల అడ్రస్ అడిగి తెలుసుకొని మీ పరీక్ష కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు.

ప్రారంభమైన వైద్య శిబిరం

- హాజరైన హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రయ్య, ఈఎన్‌సీ గణపతిరెడ్డి

వంగూరు, జూన్ 8 : మండలంలోని పోల్కంపల్లిలో శంకర నేత్రాలయ ఆసుపత్రి చెన్నై, గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు చీయర్ల నరేందర్‌రెడ్డి బీరం శ్రీకాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రయ్య, ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ గణపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్యను ఘనంగా సన్మానించి సెల్‌ఫోన్‌తోపాటు రెండు జతల బట్టలు, నగదును అందించారు. అనంతరం హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రయ్య మాట్లాడుతూ గ్రామానికి చెందిన ముఖ్య నేతలు ప్రజలకు ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. ఆయా గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి జనార్దన్‌రెడ్డి, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్యను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న న్యాయమూర్తులు

కల్వకుర్తి, జూన్ 8 : కల్వకుర్తి పట్టణంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో శనివారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీదేవి, జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కావ్య ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని న్యాయమూర్తులు కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, ఊరుకొండ ఎస్సై వీరబాబు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చేపలను కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఘనంగా మృగశిర కార్తె

కల్వకుర్తి రూరల్, జూన్ 8 : కల్వకుర్తి మండలంలో శనివారం మృగశిర కార్తె వేడుకలు ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరపుకొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ పొలాల వద్ద గ్రామ దేవతలకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకొన్నారు. ఈ సందర్భంగా కోళ్లను దేవతలకు బలి ఇచ్చి పంటలు బాగా పండించాలని దేవతలకు పూజలు చేశారు. మండలంలో గతేడాదితో పోల్చితే ఈ ఏడాది చేపలు కేఎల్ఐ, దుందుబీ వాగులో సమృద్ధిగా లభించడంతో ఈఏడు వర్షాలు బాగా కురుస్తాయని రైతన్నలు సంతోష పడుతున్నారు.

అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ..

అయిజ, జూన్ 8 : లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటన మండలంలో చోటుచేసుకున్నది. శనివారం మండల పరిధిలోని గద్వాల, అయిజ రహదారిలోని పెద్దవాగుపై హైలెవల్ వంతెన నిర్మాణ పనుల కారణంగా వాహనాలను బైపాస్ రోడ్డు గుండా మళ్లించారు. అయిజకు ఉప్పుసరఫరా చేసేందుకు ట్రక్కు వాహనం బైపాస్‌రోడ్డులో రాగా, వర్షం కారణంగా నీరు నిల్వ ఉండటంతో ఎక్కడ గోతులు ఉన్నాయోనని గ్రహించి పక్కకు తప్పించే క్రమంలో అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. పట్టణంలోని పెద్దవాగుపై చేపట్టిన హైలెవల్ వంతెన పనులు నత్తనడకనసాగుతుండడంతో బైపాస్‌రోడ్డులో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. 6 నెలల్లో వంతెన పూర్తికావాల్సి ఉండగా, పనులు మందగించాయని పట్టణ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

బాధితులకు ఫోన్లు అప్పగింత

బాధితులకు సెల్‌ఫోన్ అప్పగిస్తున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

చారకొండ/వెల్దండ, జూన్ 8 : మండలంలోని తిమ్మాయిపల్లికి చెందిన సురేశ్, మల్లేశ్, అమనగల్ మండలంలోని శెట్టిపల్లికి చెందిన రమేశ్‌లు ఏప్రిల్‌లో జరిగిన సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు. అప్పట్లో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పరిజ్ఞానంతో సెల్ నెంబర్లు ట్రేస్ చేసి సైబర్ వారియర్ ఆంజనేయులు రికవరీ చేశారు. శనివారం వెల్దండ సీఐ కార్యాలయంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించారు. తమ సెల్‌ఫోన్లు రికవరీ చేసిన పోలీస్ సిబ్బంది బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

వినతిపత్రాన్ని అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

కొల్లాపూర్, జూన్ 8: విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని బీఆర్ఎస్వీ, బీఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు శేఖర్, దాసు డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్‌లోని ఎంఈవో కార్యాలయంలో విద్యాధికారి విష్ణుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గణేశ్, శివ తదితరులున్నారు.

దవాఖాన లైసెన్స్ రద్దు చేయాలి

తాడూరు, జూన్ 8 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖాన లైసెన్స్ రద్దు చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో ఇటీవల గర్భిణి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఇలా పలు ప్రైవేట్ దవాఖానల్లో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అలాంటి ఆసుపత్రుల నిన్టిపై దృష్టి సారించి తనిఖీలు నిర్వహించి అర్హత లేని ఆసుపత్రుల లైసెన్స్‌లను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, శివ, రాములు, కృష్ణయ్య, చంద్రయ్య, ఆంజనేయులు ఉన్నారు.

బాలికపై లైంగిక దాడి

- నిందితుడి అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

తిమ్మాజిపేట, జూన్ 8 : మండలంలో ఓ మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్సై నరేందర్‌రెడ్డి కథనం మేరకు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక(16) అదే గ్రామానికి చెందిన పాత నేరస్తుడు రోజంతా ఇంట్లో పెట్టుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలికపై బలవంతంగా ఒక రోజు మొత్తం అఘాయిత్యానికి పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. శనివారం బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలు కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

అచ్చంపేట : ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

అచ్చంపేట, జూన్ 8 : బల్మూర్ మండలం గట్టుతుమ్మెన్‌కు చెందిన సుల్తాన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. సుల్తాన్‌తో పాటు అచ్చంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదివిన 1998-99 బ్యాచ్ మిత్రులు విషయం తెలుసుకొని స్పందించారు. శనివారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. సుల్తాన్ కుటుంబానికి తమవంతు అండగా ఉంటామని, పిల్లల చదువులకు సహకరిస్తామని భరోసా కల్పించారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, జూన్ 8 : కొల్లాపూర్ పట్టణానికి చెందిన చాకలి రవి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సినీ హీరో బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు రాజలింగం, లక్ష్మయ్యగౌడ్, ఖాదర్, భాస్కర్, గోపి, వినోద్, శివ తదితరులున్నారు.

వెల్దండలో..

వెల్దండ, జూన్ 8 : మండల కేంద్రానికి చెందిన కాటమోని సుక్కమ్మ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ సుక్కమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు రషీద్, కొండిగాడు శ్రీను, రామస్వామి, కాటమోని శ్రీశైలం, తుంగ శ్రీను, బొక్కల చంద్రశేఖర్, పుట్ట శివ, రాజేశ్, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

చారకొండ, జూన్ 8: మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన ఆలేటి మమత (18) అనారోగ్యానికి గురికావడంతో గత ఐదు రోజుల కింద హైదరాబాద్‌లో ఉస్మానియా దవాఖానకు తరలించి చికిత్స అందించారు. శనివారం ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. ఉస్మానియా దవాఖానలో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులు

బీటీ పనులు చేపడుతున్న దృశ్యం

బిజినేపల్లి, జూన్ 8 : మండలంలోని లట్టుపల్లి వద్ద బీటీ రోడ్డు పనులు శనివారం కొనసాగాయి. ఎఫ్‌డీఆర్ నిధులు రూ.2.25కోట్లు మంజూరు కాగా, భీముని తండా నుంచి లట్టుపల్లి వరకు బీటీ వేస్తున్నారు. 6 కిలో మీటర్ల వరకు రోడ్డు పనులు చేపట్టారు. కాగా స్థానిక ఏఈ రెడ్డప్ప పనులను పరిశీలించారు.